COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : 26.10.2015
విజయవాడ

## సిపిఐ సీనియర్ నాయకులు జి.దేముడు మృతికి సిపియం రాష్ట్ర కమిటీ సంతాపం.

సిపిఐ సీనియర్ నాయకులు, గిరిజన ప్రాంత ఉద్యమ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ జి.దేముడు గారు మృతి దిగ్భ్రాంతిని కలిగించింది. దేముడు గారి మృతికి సిపియం రాష్ట్ర కార్యదర్శి పి.మధు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. సిపిఐ పార్టీకి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి గిరిజన ప్రాంత ప్రజల సమస్యలపై అశేషమైన కృషిని జరిపారు. గిరిపుత్రుల వాణిని అసెంబ్లీలో వినిపించడంలో కీలకమైన పాత్ర వహించారు. బాక్సైట్ వ్యతిరేకపోరాటంలో గిరిజనుల పక్షాన నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడారు. ఉన్నత పదవుల్లో వున్నా ప్రజలతో మమేకమై సాధారణ జీవితాన్ని గడిపారు. ప్రజలకు సేవచేయాలనే దృక్పదంతో తమ ఉపాధ్యాయ వృత్తిని వదులుకొని ప్రజాసేవకు అంకితం అయ్యారు. జీవితాంతం తాను నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడ్డారు. గిరిజనులు కష్టాల్లో వున్నప్పుడు చేదోడువాదోడుగా వాళ్ళలో కలిసిపోయి పనిచేసే వ్యక్తిత్వం వున్న గొప్ప ప్రజల మనిషిగా దేముడుగారు గుర్తింపు పొందారు. గత కొద్దికాలంగా అనారోగ్య సమస్యలతో బాదపడుతున్నా ప్రజాతంత్ర ఉద్యమాల్లో పట్టువదలకుండా పనిచేయడం నేటితరానికి ఆదర్శం.

ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రజా సమస్యలపై వామపక్షాలు మరింతగా కలిసికట్టుగా ప్రజా ఉద్యమాలను ముందుకు నడిపిస్తున్న తరుణంలో దేముడుగారి అకాలమరణం సిపిఐ పార్టీకి, వామపక్ష ఉద్యమానికి తీరనిలోటు. దేముడు గారి ఆశయాల సాదన కోసం ముఖ్యంగా గిరిజన ప్రజల సమస్యల పరిష్కారం కోసం, గిరిజన బ్రతుకులను సర్వనాశనం చేసే బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా ప్రజాపోరాటాలను విస్తృతపర్చడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళిగా సిపియం రాష్ట్రకమిటీ పేర్కొంది.

ఆర్. లక్ష్మయ్య

(ఆర్. లక్ష్మయ్య)
ఆఫీసు కార్యదర్శి